తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అన్ని తరహా పోటీ పరీక్షలకు

# తెలంగాణ ఉద్యమ పోరాట యోధులు



T.P.S.C
GROUP - I, II
J.L., D.L.
C.R.P.F
Civils etc.,



కె. శ్రీనివాస్ చౌహాన్
MBA, M.Sc, M.A, B.Ed

DSC
S.I.
Constables
All Banks
Exams

**BALU PUBLICATIONS**
Hyderabad. 9866222461
balupublications14@gmail.com

# తెలంగాణ
# ఉద్యమ పోరాట యోధులు
## (నిజాం కాలం నుండి 2013 వరకు)

రచయిత (సీనియర్ ఫ్యాకల్టీ)
**కె. శ్రీనివాస్ చౌహాన్**
MBA., M.Sc., M.A., B.Ed.

BALU PUBLICATIONS
# Flat No. 206, Lorvens Complex, Beside ICICI Bank,
Chaithanyapuri, Dilsukhnagar, HYDERABAD - 500 060.
Cell : 9866222461, 9505502630. balupublications14@gmail.com

ఈ పుస్తకం 'తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్‌గారి'కి అంకితం

(Copy rights reserved to Balu Publications Only)

*Written by:*

**SRINIVAS CHOWHAN**

MBA., M.Sc., M.A., B.Ed.

*Published by:*

**BALU PUBLICATIONS**

ప్రథమ ముద్రణ : 2014

కాపీలు : 20,000

***For Copies :***

**సాయి వెంకటరమణ బుక్ డిస్ట్రిబ్యూటర్స్**

1-4-879/99/ఎ/1, న్యూబకారాం, గాంధీనగర్, హైదరాబాద్ - 500020.

040-27543500, 9676799500, 9550423764.

*(తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రధాన బుక్ షాపులలో లభించును)*

**Study in USA, UK, NZ, Canada, Australia, Ireland**

**Diploma, Bachelors, Masters**

**We provide all the information about education. Carrier and immigration opportunities**

**STEP2ABROAD CONSULTANTS**

**040-65241969, 9949781234, 9908046789. Dilsukhnagar, HYDERABAD - 500 060.**

Computer Typeset : **Pandu Ranga Rao,** C : 9642192967

Printed at : **Vigneswara Art Printers,** Dilsukhnagar, C : 9912277341

# ముందుమాట

విద్యార్థి లోకానికి జై తెలంగాణ, ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు. మన చరిత్ర, సంస్కృతి, భాష, యాస కనిపించకుండా ఎన్నో కుట్రలకు బలైంది. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడింది. మన పరీక్షలు, మన చరిత్ర, భౌగోళిక స్వరూపం, కవులు వారి రచనలు, మన పోరాట యోధుల గురించి చదువుకోవాలి. వారికి సంబంధించిన అంశాలనే పాఠ్యాంశాలలో చేర్చే రోజులు మనకు వచ్చాయి. దానిని రక్షించి తరువాతి తరాలకు అందించేటట్లు మనందరం అడుగు ముందుకు వెయ్యాలి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా ఈ పుస్తకాన్ని నా వంతు బాధ్యతగా మీ ముందుకు తీసుకువస్తున్నాను. మీ బాధ్యతగా దీనిని ఆదరించి, ఉద్యోగాలు పొంది తెలంగాణ నవ నిర్మాణానికి ఉపయోగపడాలని ఆశిస్తూ....

మీ

శ్రీనివాస్ చౌహాన్

# విషయ సూచిక

## తెలంగాణ ఉద్యమ పోరాట యోధులు


1. కొమరంభీమ్ ---------------- 1
2. చాకలి ఐలమ్మ --------------- 5
3. కొండవీటి గుర్నాథరెడ్డి ---------- 6
4. దొడ్డి కొమరయ్య -------------- 7
5. ధర్మభిక్షం ------------------- 7
6. పరుచూరి హనుమంతరావు ------- 9
7. మహమ్మద్ తాజుద్దీన్ ఖాన్ ----- 10
8. షోయబ్ ఉల్లాఖాన్ ------------ 10
9. పుచ్చలపల్లి సుందరయ్య -------- 18
10. సుద్దాల హనుమంతు --------- 20
11. బందగీ ------------------ 22
12. వట్టికోట ఆళ్వారుస్వామి ------ 22
13. సంగం లక్ష్మీబాయి ---------- 23
14. ఆరుట్ల కమలాదేవి ----------- 24
15. కాటం లక్ష్మీనారాయణ ------- 24
16. కోదాటి నారాయణరావు ------- 26
17. గంగారం ఆర్య ------------- 27
18. చెన్నమనేని రాజేశ్వరరావు ----- 27
19. జమలాపురం కేశవరావు ------ 27
20. జలగం వెంగళరావు---------- 28
21. నారాయణరావు పవార్ -------- 29
22. పల్లెర్ల హనుమంతరావు-------- 32
23. పాగ పుల్లారెడ్డి ------------- 32
24. బూర్గుల రామకృష్ణారావు ------ 32
25. రావి నారాయణరెడ్డి ---------- 33
26. వెల్దుర్తి మాణిక్యరావు --------- 35
27. హీరాలాల్ మోరియా --------- 35
28. కొండా లక్ష్మణ్ బాపూజీ ------- 35
29. కొత్తపల్లి జయశంకర్ --------- 36
30. కాసోజు శ్రీకాంతచారి --------- 41
31. కోదండరాం --------------- 42
32. కల్వకుంట్ల చంద్రశేఖరరావు ---- 43

# తెలంగాణ ఉద్యమ పోరాట యోధులు

## 1. కొమరం భీమ్



కొమరం భీమ్ అసఫ్ జహి రాజవంశంకు వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు. ఈయన ఆదిలాబాద్ అడవులలో, గోండు ఆదివాసుల కుటుంబంలో జన్మించారు. గిరిజన గోండు తెగకు చెందిన కొమరం చిన్నూ-సోంబారు దంపతులకు ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో కొమరం భీమ్ 1900 సంవత్సరంలో జన్మించాడు. పదిహేనేళ్ల వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం కుటుంబం కరిమెర ప్రాంతంలోని సర్దాపూర్‌కు వలస వెళ్లింది. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా సైలిలో పోరాడారు. అతను అడవిని జీవనోపాధిగా చేసుకొని, అన్ని రకాల నిజాం అధికారాలను (అనగా న్యాయస్థానాలు, చట్టాలు) తోసిపుచ్చాడు. అతను నిజాం నవాబ్ యొక్క సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించి వీరమరణం పొందాడు.

**బాల్యం**

కొమరం భీమ్ గిరిజన గోండు తెగకు చెందిన కొమరం చిన్నూమ్ సోంబాబు దంపతులకు 1900 సంవత్సరంలో ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకా లోని సంకేపల్లి గ్రామంలో జన్మించాడు.

**ఉద్యమ జీవితం**

భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చరిత్రాత్మకమైనవి. ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమరం భీమ్ 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయాడు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు. భీం కుటుంబం పదిహేడేళ్ళ వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా కరిమెర ప్రాంతంలోని సర్దాపూర్‌కు వలస వెళ్లింది. అక్కడ వాళ్ళు సాగుచేసుకుంటున్న భూమిని సిద్ధిఖీ అన్న జమీందారు ఆక్రమించుకోవడంతో ఆవేశం పట్టలేని భీమ్ అతన్ని హతమార్చి అస్సాం వెళ్ళిపోయాడు. అక్కడ ఐదేళ్ళ పాటు కాఫీ, తేయాకు తోటల్లో పనిచేస్తూ గడిపిన భీమ్ తిరిగి కరిమెర చేరుకున్నాడు. నిజాం నవాబు పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా గిరిజనులను ఒక్కతాటి పై నడిపించి ఉద్యమించాడు. ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాలు మరియు జోడేఘాట్ గుట్టలు కేంద్రంగా నిజాం నవాబు పై గెరిల్లా పోరాటాన్ని కొనసాగించాడు. కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో నిజాం సైన్యం 1940 సెప్టెంబర్ 1న జోడేఘాట్ అడవుల్లోని కొమరం భీమ్ స్థావరాన్ని ముట్టడించి భీమ్‌ని హతమార్చాయి. నిజాం సైన్యం మీద, అటవీ సిబ్బంది పైనా కొమరం కొదవు సింహం లా గర్జించాడు. కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి సమాచారంతో, అర్థరాత్రిపూట కొమరం స్థావరాలను సైన్యం చుట్టుముట్టగా జోడేఘాట్ అడవుల్లో 1940, సెప్టెంబర్ 1న, అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి రోజున కొమరం భీమ్ వీరమరణం పొందాడు. అప్పటి నుంచీ ఆ తేదీ రోజునే కొమరం వర్ధంతి జరుపుకోవడం ఆదివాసీల ఆనవాయితీ.

**నేటి పోరాటాలకు స్పూర్తి**

ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక కొమరం భీమ్. స్వయంపాలన, అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క యోధుడు. ఆదిలాబాద్ అడవుల్లో భీమ్ పోరాటం జరిగి నేటికి డెబ్బై రెండు ఏళ్ళు పూర్తి కావస్తున్నది. ఇప్పుడు ఒక ప్రత్యేక సందర్భంలో భీమ్ వర్ధంతిని ఆదివాసీ సమాజాలు జరుపుకుంటున్నాయి. స్వయంపాలన కోసం తెలంగాణ ప్రజలు అలుపు ఎరగకుండా ఉద్యమిస్తున్న సందర్భం నేడున్నది. స్వయంపాలన కోసం ఉద్యమిస్తున్న ఆదివాసీ సమాజాలను క్రూరంగా అణచివేస్తున్న ప్రభుత్వాలు కండ్లముందు కనబడుతున్నాయి. దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా, సంతాల్‌లు, తిరుగుబాటు చేశారు. జల్ జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్ని రకాల దోపిడీ, పీడలను ఎదిరించారు. చరిత్రలో అనేకసార్లు ఓటమి చెందినా తమ జీవితమే యుద్ధమైన చోట తమ అస్తిత్వం కోసం అలుపెరుగని పోరాటాలు నేటికీ చేస్తున్నారు.

ఆదిలాబాద్ జిల్లాలోని గోండులు ఎప్పటికీ ఒక రాజ్య భావనలో ఇమిడిలేరు. వారు స్వేచ్ఛా ప్రియులు. వారి జీవనాధారమైన అడవినుంచి వారిని తరిమేసే విధానాలు, చట్టాలతో వారు తలపడ్డారు. ఆదివాసీ ఆవాసాల్లోకి గిరిజనేతర భూస్వాముల వలస నిరాటంకంగా సాగింది. పోడు వ్యవసాయం గోండుల జీవనాధారం. అడవిని నరికి పంటవేస్తే అది జంగ్లాత్ భూమి అని ఒకరు, కాదు రెవెన్యూ భూమి అని మరొకరు వచ్చి గోండులను వారి భూముల నుంచి తరిమేశారు. పంటలను ధ్వంసం చేశారు. జరిమానాలతో వేధించారు. ఈ వేధింపులు, అణచివేతల నేపథ్యంలోంచే ఆదిలాబాద్ గోండన్నలు పోరుబాట పట్టారు. తమ విముక్తి కోసం పోరాట జెండాపట్టారు. 'మాఊర్లో మారాజ్యం' అంటూ పన్నెండు గూడాలు బాబేఝరి లొద్దుల్లో తుడుం మోగించాయి. కొమరంభీమ్ నాయకత్వంలో ఆదివాసులు సంఘటితమై తమపై జులుం చేస్తున్న దోపిడీవర్గాలపై తుడుం మోగించారు. కొమరంభీమ్ పోరాటం పలు ప్రాంతాలకు విస్తరించే లోపే నిజాం సేనలతో యుద్ధం జరిగింది. భీమ్‌తో సహా పన్నెండు మంది ఆదివాసీ వీరులు అమరులయ్యారు. నిజాం సర్కారు పాశవికంగా కొమరంభీమ్ పోరాటాన్ని అణచివేసింది. భీమ్ అమరత్వం జోడేఘాట్ లొద్దుల్లో నేటికీ ప్రతిధ్వనిస్తున్నది. ఏ హక్కుల కోసమైతే నాడు భీమ్ ఉద్యమించాడో, ఆ హక్కుల కోసం ఆదివాసులు నేటికి నిరంతరం పోరాటం చేయవలసి వస్తున్నది. ప్రజాస్వామిక రాజ్యమని చెప్పుకుంటున్న నేడు కూడా ఆదివాసుల అవస్థలు ఏమీ తీరలేదు. నిజాం రాజు నియమించిన హైమన్‌డార్ఫ్ సూచనలను కూడా నేటి పాలకులు పాటించడంలేదు. కానీ నాటి నిజాం ప్రభువైనా గిరిజనులు అభ్యున్నతి కోసం హైమన్‌డార్ఫ్ సూచనలను పాటించాడు. వారి అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాడు. కానీ నేటి పాలకులు ఇవేవీ పట్టకుండా ఆదివాసులపై సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారు. హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఆదివాసులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. కొమురం భీమ్ స్పూర్తితో విప్లవ సంఘాల నాయకత్వంలో మరొకసారి ఆదివాసులు సంఘటిత పోరాటాలు చేశారు. దీంతో ఆదివాసుల ఐక్యతను చూసి తట్టుకోలేని ప్రభుత్వం ఇంద్ర మారణకాండను సృష్టించింది. ఇది ఆధునిక కాలంలోని మరో జలియన్‌వాలా బాగ్‌గా ప్రజాస్వామిక వాదులు పిలుస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఆదివాసుల పోరాటానికి సంఘీభావం వచ్చింది. ప్రభుత్వ దమననీతిని ఖండించారు. రాజ్యం తన హేయమైన చర్యలు చేస్తూనే మరోవైపు సంస్కరణలు చేపట్టింది. ఆదివాసుల మౌలిక సమస్యలు పరిష్కరించకుండా పైపూత మాటలతో జోకొట్టే ప్రయత్నం చేసింది. ఆదివాసీ ప్రాంతాలకు ప్రత్యేక రక్షణ ఇచ్చే రాజ్యాంగంలోని అయిదవ షెడ్యూలును తుంగలో తొక్కి ఆదివాసులపై అన్నివైపుల నుంచి దాడులు జరుగుతున్నాయి. ప్రాజెక్టులు, గనుల తవ్వకాల పేరుతో నిర్వాసితులను చేస్తున్నది.

ఆదివాసీ భూరక్షణ చట్టం 1/70 చట్టాన్ని అమలు పర్చడంలేదు. అన్యాక్రాంతమవుతున్న అడవులను, భూములను పట్టించుకోదు. గోండు తెగకు సంబంధించిన ప్రధాన్, తోటి, మన్నె, కోయ తెగలే కాకుండా నాయక్‌పోడ్, ఆంధ్ ఇతర

ఆదివాసీ తెగలు ఆదిలాబాద్‌లో నివసిస్తున్నాయి. ఇప్పుడు వీరి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. 1975కు పూర్వం వలస బంజారాల జనాభా కేవలం పది వేలనని హైమన్‌డార్ఫ్ స్పష్టం చేశారు. ఇప్పుడు వీరి జనాభా పదింతలపైన ఉన్నది. వలస వచ్చిన వాళ్ళు ప్రజా ప్రతినిధులవడంతో వీరికష్టాలు రెట్టింపయ్యాయి. ఆదిమ సమాజం వీరి వల్ల రక్షణలను కోల్పోతున్నది. ఇలాంటి పరిస్థితిలో ఆదివాసీల మనుగడ కష్టమేనని ఆదివాసీ నాయకులు మదనపడుతున్నారు. ఆదివాసీల రక్షణ ప్రభుత్వానిదే అయినప్పుడు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న ప్రభుత్వాల వైఖరిలో మార్పు రావడంలేదు. ఏటా విషజ్వరాలతో ప్రాణాలు కోల్పోతున్నా, ఆదివాసులకు కనీస వైద్య సౌకర్యాలు అందడం లేదు. ప్రతిఏటా రెండు వందల నుంచి మూడు వందల మలేరియా మరణాలు సంభవిస్తున్నాయి. పోషకాహారలేమితో మరణిస్తున్న పిల్లల సంగతి లెక్కేలేదు. భీం పోరాటం చేసిన ప్రాంతంలో (జోడేఘాట్) నేటికి తాగడానికి నీళ్ళు లేవు. సరైన సదుపాయాలు లేకపోవడంతో ఆదివాసీ సమాజాల జీవన ప్రమాణాలు క్షీణిస్తున్నాయి. భీమ్ పోరాటం జరిగి డెబ్బై ఏళ్ళు అవుతున్నా, ఆ పోరాట స్ఫూర్తినేటికీ ఉన్నది. అది మరోఇంద్ర పోరాట రూపంగా పెల్లుబకవచ్చు. ప్రభుత్వాలు మరో ఉప్పెన రాక మునుపే మేల్కొనాలి.

అస్తిత్వ ఉద్యమాలు కొనసాగుతున్న నేటి తరుణంలో, 1940లోనే ఆత్మగౌరవం, స్వపరిపాలన పునాదులుగా కొమురం భీమ్ సాయుధ తిరుగుబాటు చేశాడు. అతని ముందు చూపు వివిధ ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తున్నది. బాబేఝరి లొద్దుల్లో పన్నెండు గూడేలపై రాజ్యాధికారం కోసం తుడుం మోగించిన కొమురం భీమ్ వారసత్వం నేటికీ దండకారణ్యంలో కొనసాగుతున్నది. జల్, జంగల్, జమీన్ కోసం ఆదివాసులు కొమురంభీమ్ బాటలో పయనిస్తున్నారు. కొమురం భీమ్‌ను ప్రేమించే వాళ్లుగా ఆదివాసుల అస్తిత్వ పోరాటాలకు అండగా నిలుద్దాం. ఇదే సందర్భంలో తెలంగాణ ప్రజలు అస్తిత్వం కోసం, స్వయంపాలన కోసం పోరాడుతున్నారు. సందర్భాలు వేరు కావచ్చు. కాని పోరాట లక్ష్యాలు ఒకటే. తెలంగాణ ప్రజలు కొమరం భీమ్ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. పరపీడన నుంచి విముక్తి కోసం ఆయుధమెత్తి పోరాడిన భీమ్ వారసులుగా కదం తొక్కాలి. వలస పాలనను అంతం చేయాలి. అదే కొమురం భీమ్‌కు నిజమైన నివాళి.

**ఉద్యమ స్ఫూర్తి భీమ్**

నిజాం పాలకుల నిరంకుశత్వానికి అధికారుల దమన నీతికి ఎదురు నిలిచి పోరాడిన కొమరం భీమ్ ఆశించిన లక్ష్యాలను నేటి పాలకులు నెరవేర్చలేక పోతున్నారు. భీమ్ మరణించి 72 ఏళ్ళు గడుస్తున్నా జల్, జంగిల్, జమీన్‌పై ఆదివాసీలు నేటికీ హక్కులు పొందలేక పోతున్నారు. నాటి నుంచి నేటి వరకు గిరిజనులు హక్కుల కోసం పోరాటాలు సాగిస్తూనే ఉన్నారు. భీమ్ పుట్టింది ఆదిలాబాద్ జిల్లా కెరమెరి మండలం సంకెపల్లి పెరిగింది సుర్దాపూర్. కష్టపడి అడవి నరికి పోడు వ్యవసాయం చేసేవాళ్ళు. రాత్రింబవళ్లు కావలి కాసి పంటలు పండించేవాళ్లు. గిరిజనులపై నిజాం సర్కారు పెత్తనం చాలా ఎక్కువగా ఉండేది. అప్పుడు పంటను కొట్టిన కల్లంలోనే కౌలు కింద గింజలు ప్రభుత్వానికి అప్పజెప్పేవారు. గిరిజనులు పోడు చేసుకునే భూములకు పట్టాదారులుగా ఇతరులు ఉండేవారు. గిరిజనులు ఎంతటి దట్టమైన అడవిలో భూములను సాగుచేసుకున్నప్పటికీ వాటిపై తమకే పట్టాలు ఉన్నాయని సర్కారోళ్లు జంగ్లాత్ వాళ్లు గొడవలు చేసేవాళ్ళు. తిరిగబడ్డ గిరిజనులపై కేసులు పెట్టేవాళ్ళు. ఇలాంటి సంఘటనలే కొమరం భీమ్‌ను కదిలించాయి. ఇలా పంట వసూలు కోసం తమ చేనులోకి వచ్చి కూర్చున్న సిద్ధికి అనే వ్యక్తిని కర్రతో తల పగలకొట్టాడు భీమ్. ఈ దెబ్బతో సిద్ధికి అక్కడికక్కడే చనిపోయాడు. దీంతో భయపడ్డ భీమ్ మహారాష్ట్రలోని బల్లార్షా, చందా దిక్కు పారిపోయాడు. అక్కడ తేయాకు తోటల్లో కూలీపని చేసుకుంటూ చదవడం, రాయడం నేర్చుకున్నాడు. మరాఠీ, ఉర్దూ భాషలు నేర్చుకున్నాడు. కొత్త కొత్త పంటలు పండించటం, వాటిని మార్కెట్‌లో మంచి ధరకు అమ్మటం తెలుసుకున్నాడు. తరువాత భీమ్ తల్లిదండ్రులు ఉంటున్న కాకన్‌ఘాట్‌కు వచ్చాడు. ఆ గ్రామంలోని గిరిజనుడు లచ్చుప వద్ద జీతం ఉండగా భీమ్‌కు సోంబాయితో పెళ్లి జరిగింది. ఆ కాలంలో అరకకు ఐదు రూపాయలు, పోడుకు రెండు రూపాయల చొప్పున పన్నును ఆసిఫాబాద్ తహసిల్దార్‌కు కట్టేవారు. కొమురం

భీం అప్పటి తహసిల్దార్‌తో మాట్లాడి లచ్చుప చెందిన పన్నెండు ఎకరాల భూమి కేసును కొట్టేయించాడు. అప్పటినుంచి ఆ ప్రాంత గిరిజనులందరికీ భీం నాయకుడయ్యాడు. 60 ఎకరాల అడవిని నరికి 12 గ్రామాలను ఏర్పరిచాడు.

ఆ గ్రామాలు జోడుఘాట్, పట్నాపూర్, బాబెఝరి, నర్సపూర్, కల్లెగాం, చాల్‌బడి, జోయికన్ మోవాడ్, భోమన్‌గొంది భీమన్‌గొంది, అంకుసాపూర్, దేవునిగూడ, గొగినవమోవాడ్. దీంతో అటవీ అధికారులు భీమ్ మీద కేసుపెట్టారు. ఓ చౌకిదార్ అమీన్, తొమ్మిది మంది పోలీసులు వచ్చి భీమ్ ఇంటిని సోదా చేయగా ఏమీ దొరకలేదు. దీంతో భీమ్‌కు కోపం వచ్చి వాళ్లపై తిరుగబడి కొట్టాడు. దీంతో అధికారులు భీమ్‌పై కేసుపెట్టారు. గిరిజనులు పోడుచేసుకుంటున్న భూములకు పన్ను కట్టాల్సిన పనిలేదని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ అధికారుల వేధింపులు తప్పలేదు. భీమ్‌ను, ఆయన అనుచరులను ఎదుర్కొనేందుకు 1940 సెప్టెంబర్ 1న నైజాం పోలీసులు వచ్చి 300 మంది గిరిజనులు ఉన్న 12 గ్రామాలను చుట్టిముట్లారు. మొదట భూములకు పట్టాలు ఇస్తామని చెప్పటంతో గిరిజనులు ఇళ్లల్లోంచి బయటకు వచ్చారు. వీరిని పోలీసులు కొట్టడంతో గొడవ జరిగి కొమరం భీమ్‌తోపాటు 11మంది గిరిజనులు చనిపోయారు. భీమ్ నాయకత్వంలో గిరిజనులు పోలీసులకు ఎదురు నిలిచిన సంఘటన నిజాం ప్రభువును కదిలించింది. వారి సమస్యల పరిష్కారానికి, సదుపాయాల కల్పనకు, వారి జీవన విధానంపై పరిశోధన చేసి నివేదిక సమర్పించటానికి ఇంగ్లాండ్‌కు చెందిన సామాజిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ హేమన్‌డార్ఫ్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయన గిరిజనులతో కలిసిపోయి వారి జీవన విధానాలను అధ్యయనం చేసి గిరిజనుల అభివృద్ధికి తీసుకోవాల్సిన పథకాలను సూచిస్తూ నివేదిక తయారు చేసి నిజాం సర్కారుకు అందజేశారు. నేడు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి నాటి భీమ్ త్యాగఫలితమే. కొమరం భీమ్ వారసులు ప్రస్తుతం సిర్పూర్ (యు) మండలం పెద్దదోబలో ఉంటున్నారు. భీమ్ మనుమడు కొమరం సోనేరావ్ ప్రభుత్వం నిర్వహించే వర్ధంతి సభలో పాల్గొంటున్నారు. భీమ్ నేలకొరిగిన జోడేఘాట్‌లో కొమురం భీమ్ మునిమనవరాలు కొమురం భీమ్‌బాయి నివసిస్తున్నారు. జోడేఘాట్ ఏర్పాట్లు ఏటా ఆశ్వయుజ కార్తీక పౌర్ణమి రోజు కెరమెరి మండలం జోడేఘాట్‌లో కొమురం భీమ్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ మేరకు ఆయన 72వ వర్ధంతి దర్బార్‌ను సోమవారం జోడేఘాట్‌లో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. హట్టిలోని భీమ్ స్మారక బేస్‌క్యాంప్‌ను రంగులతో అలంకరించి, భీమ్ విగ్రహాన్ని ముస్తాబు చేశారు. హట్టి గ్రామం వద్ద స్వాగత తోరణానికి రంగులు వేయించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జోడేఘాట్‌లోని భీమ్ విగ్రహానికి రంగులు వేయించి, సమాధిని పూలతో అలంకరించారు. వర్ధంతి సందర్భంగా 15 వేల మందికి భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారు. భీమ్ వర్ధంతి సభకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, ప్రజాగాయకుడు గద్దర్ రానున్నారని కొమరం భీమ్ యువసేన జిల్లా అధ్యక్షుడు పెందూర్ ప్రభాకర్ తెలిపారు. 'నిజాం సర్కారే నయం' 'కొమరం భీమ్ పోరాడి పొందించిన 12 గ్రామాలను భీమ్‌నే ఏలుకొమ్మని నిజాం అనుమతినిచ్చాడు. కానీ ఆదివాసీలందరికీ హక్కులు కావాలని పోరాటాన్ని మరింత ఉధృతం చేయడంతో నిజాం సర్కారు భీమ్‌ను చంపేసింది. కానీ ఇప్పుడు సర్కారు ఆదివాసీల కనీసం హక్కులను కూడా హరిస్తోంది. కనీసం తాగేందుకు నీళ్లుకూడా లేకుండా చేస్తోంది. ఈ సర్కారు కన్నా నిజాం సర్కారే నయం. నా భర్త పొందించిన 12 గ్రామాలను ఏలుకొమ్మని అధికారం ఇచ్చాడు' ఇవి భీమ్ భార్య సోంబాయి బతికున్నప్పుడు అన్న మాటలు. అవును నిజమే నిజాం సర్కారు కేవలం భూములపై, పంటలపై అడవిపై మాత్రమే ఆంక్షలు విధించి వీటిని చెల్లించాలని ఆదివాసీలపై పెత్తనం చెలాయించేది. కానీ ఇప్పుడున్న సర్కారు ఆదివాసీల కనీస హక్కులను సైతం హరిస్తోంది. 72 ఏళ్ల క్రితం జల్, జంగిల్, జమీన్ కోసం పోరాడి ప్రాణాలను వదిలిన కొమరం భీమ్ ఆశయాలను ఇంత వరకు మన పాలకులు, అధికారులు నెరవేర్చలేక పోతున్నారు. అటవీ చట్టాల పేరుతో అడవుల్లో ఆదివాసీలను మైదానాలకు తరిమి వేయడానికి పన్నాగాలు పన్నుతున్నారు.

ఆదివాసీల సమస్యలు ఎప్పటికీ తీరవనే ముందు చూపుతోనే ప్రస్తుత సర్కారు కన్నా నిజాం సర్కారే నయమని సోంబాయి అనుకొని ఉంటారు.

## 2. చాకలి ఐలమ్మ



చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణా వీరవనిత. సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి.

### జననం - వివాహం - పిల్లలు

1919లో వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో జన్మించింది. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి నలుగురు కుమారులు, ఒక కుమార్తె. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నత కులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు. నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ. మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుంది. అందులో నాలుగు ఎకరాలు సాగుచేశారు. పాలకుర్తి పట్వారీ వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది. జీడి సోమనర్సయ్య నాయకత్వంలో ఆంధ్రమహాసభ ఏర్పడింది. ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలు. పాలకుర్తి పట్వారీ శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పనిచేయడానికి నిరాకరించింది. పాలకుర్తి పట్వారీ పప్పులుడకక ఐలమ్మ కుటుంబం కమ్యూనిస్టుల్లో చేరిందని విసునూర్ దేశ్‌ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు. కేసులో అగ్రనాయకులతో పాటు ఐలమ్మ కుటుంబాన్ని ఇరికించారు. అయినప్పటికీ కోర్టులో తీర్పు దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా వచ్చింది. ఐలమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తే సంఘం పట్టు కోల్పోతుందని భావించిన దేశ్‌ముఖ్ పట్వారిని పిలిపించుకొని ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని తన పేరున రాయించుకున్నాడు. భూమి తనదని, పండించిన ధాన్యం తనదేనని పంటను కోసుకురమ్మని వందమందిని దేశ్‌ముఖ్ పంపాడు. ఆంధ్రమహాసభ కార్యకర్తలు వరిని కోసి, వరికట్టం కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, చకిలం యాదగిరిలు సైతం ధాన్యపు బస్తాలను భుజాలపై మోసారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారంతో ఐలమ్మకు అనుకూలంగా తీర్పువచ్చింది. రజాకార్ల ఉపసేనాధిపతి అయిన దేశ్‌ముఖ్ రెండుసార్లు పరాజయం పాలయ్యాడు. ఐలమ్మ ఇంటిని కూడా తగులబెట్టారు. ధనాన్ని, ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. ఐలమ్మ కూతురు సోమనర్సమ్మపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి పట్వారీ ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ ఐలమ్మ కుటుంబం ఎర్రజెండాను వీడలేదు.

'ఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకొన్నది. నీ దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలని తరిమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. ఐలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు

పంచారు. అలాగే 90 ఎకరాల దొరభూమిని కూడా ప్రజలకు పంచారు. ఐలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగువేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది.

**మరణం**

ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985న అనారోగ్యంతో మరణించింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మారక భవనంను సిపిఎం పార్టీ వారు నిర్మించారు.

## 3. కొండవీటి గుర్నాథరెడ్డి

కొండవీటి గుర్నాథరెడ్డి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే. ఈయన స్వస్థలం నల్గొండ జిల్లా, మునుగోడు మండలం, పలివెల గ్రామం. భారతస్వాతంత్ర్యోద్యమము లోనూ, తెలంగాణ సాయుధ పోరాటం లోనూ పిడికిలెత్తిన ఉద్యమకారుడు. వందలాది ఎకరాల భూమిని పంచి తుదిశ్వాస విడిచేదాకా నిరాడంబర జీవనం సాగించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, నిస్వార్థ సేవకుడు. పదహారేండ్ల వయస్సులోనే 1938లో హైదరాబాద్‌లో జరిగిన సత్యాగ్రహంలో పాల్గొన్నారు. దేశ నాయకులైన గాంధీ, నెహ్రూ ఉపన్యాసాల కోసం హైదరాబాద్ నుంచి ముంబై వరకు 18 రోజుల పాటు కాలినడక సాగించారు. నిజాం నిరంకుశపాలన, కట్టు బానిసత్వం, వెట్టిచాకిరీలకు చలించి 1942లో కమ్యూనిస్టు ఉద్యమంలో చేరారు.

స్వామి రామానందతీర్థ పిలుపు మేరకు 1947లో వంద మంది దళ సభ్యులను చైతన్య పరచి సాయుధ పోరాట ఉద్యమాన్ని సాగించారు. పిత్రార్జితంగా వచ్చిన వ్యవసాయ భూములను పేదలకు పంచారు. దొరల పెత్తందార్ల బెదిరింపులకు లొంగకుండా ఊరూరా ఎర్రజెండాలను నాటి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఉద్యమించారు. ఆ సమయంలో తొమ్మిది నెలల పదిహేను రోజుల జైలు జీవితం అనుభవించి చిత్రహింసలకు గురయ్యారు.

**రాజకీయ ప్రవేశం**

1948లో యావత్ తెలంగాణను దిగ్భ్రాంతికి గురిచేసిన, రజాకారులు పలివెల గ్రామాన్ని భస్మీపటలం చేసే ఘటనను ఈయన ముందుగానే ఊహించారు. ప్రజలను సురక్షిత పరచడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 1953లో పలివెల గ్రామానికి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1962లో నల్లగొండ జిల్లాలోని చిన్నకొండూరు కేంద్రంగా గల మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సీపీఎం నుంచి పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థి కొండా లక్ష్మణ్ బాపూజీపై గెలుపొందారు. 1973లో సీపీఐ (ఎంఎల్) చంద్ర పుల్లారెడ్డి వర్గంలో చేరి నాలుగేళ్ళ పాటు అజ్ఞాత జీవితం గడిపారు. భారత్–చైనా మిత్రమండలి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసారు. 1982 అక్టోబర్‌లో ఉమ్మడి రాష్ట్రం నుంచి చైనా పర్యటనకు వెళ్లిన ఆరుగురు సభ్యులు గల బృందంలో ఈయన ఒకరు. 21 రోజులు పాటు చైనాలో పర్యటించారు. ఓ వైపు సాయుధ పోరాటంలో, మరోవైపు సంఘ సేవా కార్యక్రమంలో పాల్గొంటూనే 30 ఏళ్ల పాటు రాత్రి పాఠశాలలు నడిపారు. సైన్స్, గ్రంథ పఠనంపై తనకున్న ఆసక్తిని ప్రజలకు పంచేందుకు గెలిలీయో పేరిట ప్రజల విరాళాలతో విజ్ఞాన గ్రంథాలయాన్ని నిర్మించారు. ఆయన భుజంపై ఎప్పుడు చూసినా ఓ సంచి, తెల్లటి ధోవతి, లాల్చి ఆయన ఆహార్యం, వృద్ధాప్యం బాధిస్తున్న చనిపోయేవరకు పలు మండలాల్లోని పాఠశాలల్లోని విద్యార్థులకు సైన్స్ పాఠాలు చెప్పేవారు. ప్రభుత్వం నిర్వహించే సభలకు, సమావేశాలకు స్వచ్ఛందంగానే హాజరయ్యేవారు.

**మరణం**

గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన 31 ఆగస్టు, 2014 ఆదివారం సాయంత్రం పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్సకోసం స్వగ్రామమైన పలివెల నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో తుది శ్వాస విడిచారు.

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/book/Telangana+Udyama+Porata+Yodhulu

* * *